క్లుప్తంగా

నేడు బైక్ ర్యాలీ, బహిరంగ సభ

కమలాపురం: కమలాపురం క్రాస్ రోడ్డు నుంచి గ్రామ చావడి వరకు బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు క్రాస్ రోడ్డు వద్ద బైక్ ర్యాలీ, రోడ్ షో ప్రారంభం అవుతుందని, గ్రామ చావడి వరకు కొనసాగుతుందన్నారు. అనంతరం బహిరంగ సభ జరుగుతుందని, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జయప్రదం చేయాలన్నారు.

బ్రోచర్ ఆవిష్కరణ

వైవీయూ: నగరంలోని ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో డిగ్రీలో ప్రవేశాలు, కోర్సుల వివరాలకు సంబంధించిన బ్రోచర్‌ను ప్రిన్సిపాల్ వి. సలీంబాషా, అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు. గురువారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 50 సంవత్సరాల చరిత్ర కలిగిన కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులు డిగ్రీలో ప్రవేశాలు పొందవచ్చన్నారు. కళాశాలలో ఉన్న కోర్సులను వివరించారు. ప్రవేశాలకు సంబంధించి హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

స్టేడియం నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

కడప స్పోర్ట్స్: కడప నగరంలోని డీఎస్ఏ క్రీడామైదానంలో చేట్టిన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కడప నగరపాలక సంస్థ కమిషనర్ జి. సూర్యసాయిప్రవీణ్ చంద్ ఆదేశించారు. గురువారం ఉదయం డీఎస్ఏ మైదానంలో నిర్మాణంలో ఉన్న స్టేడియం గ్యాలరీ, స్కేటింగ్ రింక్ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం నూతనంగా నిర్మించనున్న హాకీ టర్ఫ్‌కోర్టుకు సంబంధించి అవసరమైన మేర డ్రైయిన్ ఏర్పాటుకు సూచనలు ఇచ్చారు. ఆధునీకరించిన ఇండోర్ స్టేడియంను పరిశీలించారు. కార్యక్రమంలో డీఎస్‌డీఓ జగన్నాథరెడ్డి, కోచ్‌లు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి

పెండ్లిమర్రి: ఎన్నికల్లో ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్)లోసారి సుధాకర్ అన్నారు. గురువారం మండలంలోని మాచునూరు, చౌటపల్లె, కొండూరు, తుమ్మలూరు, ఉలవలపల్లె గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు పాల్గొన్నారు.

జగనన్న మళ్లీ సీఎం కావాలని ప్రార్థనలు


మాట్లాడుతున్న పులి సునీల్‌కుమార్

కడప కార్పొరేషన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలని ప్రతి ఒక్కరూ ప్రార్థనలు చేయాలని ఏపీ సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునీల్ కుమార్ అన్నారు. గురువారం స్థానిక సీఎస్ఐ ఫంక్షన్ హాలులో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దళిత, గిరిజన, క్రిస్టియన్, మైనార్టీల సంక్షేమం జరగాలంటే మళ్లీ జగనన్న రావాలన్నారు. వైఎస్సార్‌సీపీ క్రిష్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు అజయ్ కిషోర్, వైఎస్సార్‌సీపీ నాయకుడు సీహెచ్ సునీల్, పాస్టర్లు పాల్గన్నారు.

ఓటు వేయడం మనందరి బాధ్యత

వైవీయూ: మన జీవితాలు బాగుపడాలంటే మనమంతా ఓటు వేసి మంచి నాయకుల్ని ఎన్నుకుందామని యోగివేమన విశ్వవిద్యాలయం వలంటీర్లు గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించారు. వైవీయూ జాతీయ సేవా పథకం యూనిట్–9 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ చుట్టుపక్కల ప్రాంతమైన నానపాడు, ఎర్లపల్లె, మిట్టమీదపల్లె ప్రజలు ఉపాధి హామీ పనుల్లో నిమగ్నమై ఉండగా వారిని వెళ్లి కలిశారు. ఈనెల 13న ఓటు వేయాలని కోరారు. అనంతరం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో వాలంటీర్లు అధ్యాపకులు సమావేశమై నిజాయితీగా ఓటు వేస్తాం అని ప్రతిజ్ఞ చేశారు.

సిద్ధం సభను విజయవంతం చేయాలి


విలేకరులతో మాట్లాడుతున్న ఓ. రసూల్

కడప కార్పొరేషన్: కడప అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈనెల 10వ తేది సాయంత్రం 4 గంటలకు జరుగనున్న 'మేమంతా సిద్ధం' బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ నూర్‌బాష్, దూదేకుల కార్పొరేషన్ చైర్మెన్ ఓ. రసూల్ పిలుపునిచ్చారు. గురువారం కడపలోని తన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్న సంక్షేమ పథకాల వల్ల ప్రతి కుటుంబానికి లక్ష నుంచి రూ.10లక్షల వరకూ మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నూర్‌బాష్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బాదుల్లా, జిల్లా అధ్యక్షుడు పెద్దన్న, ఎస్. కుళ్లాయప్ప పాల్గొన్నారు.


రూ. 8 కోట్లతో కమలాపురంలో నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి


రూ.6కోట్లతో నిర్మించిన ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల భవనం


రూ.72లక్షలతో నిర్మించిన డా.వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్

ఇదిగో.. మార్పు

కమలాపురం.. సర్వాంగసుందరం

కమలాపురం: కమలాపురం నగర పంచాయతీ అభివృద్ధి పథంలో పయనిస్తోంది. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం పట్టణ అభివృద్ధి పై స్పెషల్ ఫోకస్ ముమ్మరంగా అభివృద్ధి చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా వందల కోట్ల రుపాయలతో అభివృద్ధి పనులు చేపట్టారు. ముందుగా కమలాపురం పంచాయితీని నగర పంచాయితీగా అప్‌గ్రేడ్ చేశారు. అనంతరం అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించారు. ఈ ఐదేళ్లలో రెండేళ్ల కరోనా ఉన్నప్పటికి మిగిలిన కాలంలోనే అభివృద్ధి అంతా జరిగింది.

– క్రాస్ రోడ్డు నుంచి దర్గా సెంటర్ వరకు అనేక అభివృద్ధి పనులు చేపట్టారు. మార్కెట్ యార్డు ప్రాంగణంలో రూ. 2.20 కోట్లతో రెండు షాపింగ్ కాంప్లెక్స్‌లు నిర్మించారు.

– రూ.7కోట్లతో ఆర్చి, డివైడర్, రోడ్డు వైండనింగ్, రోడ్డు నిర్మాణం చేపట్టారు. రూ.72లక్షలతో వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ నిర్మించారు. దాదాపు రూ.70కోట్లతో పట్టణంలోని అన్ని వీధుల్లో డ్రైన్స్, దర్గా వద్ద ఉన్న రఖ్నా కాల్వపై స్ట్రాం వాటర్ డ్రైన్స్ నిర్మించారు.

– రూ.8కోట్లతో 30 పడకల ఆసుపత్రి, రూ.6కోట్ల పాలిటెక్నిక్ భవనం, రూ. 1.08లక్షలతో ఆర్టీసి బస్టాండు, రూ. 1.10 కోట్లతో అర్బన్ పీహెచ్‌సీ, మరో రూ.1.10కోట్లతో సబ్‌ట్రెజరీ ఆఫీస్ తదితర నిర్మాణాలు చేపట్టారు. దీంతో పట్టణం అభివృద్ధి పనులతో సుందరంగా తయారయ్యింది.


కమలాపురం పట్టణంలో రూ.70 కోట్లతో నిర్మించిన డ్రైన్స్


కమలాపురంలో రూ.1.08 కోట్లతో నూతనంగా నిర్మించిన ఆర్టీసీ బస్టాండు


క్రాస్ రోడ్డు వద్ద రూ. 2.20 కోట్లతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్‌లు


క్రాస్ రోడ్డు వద్ద రూ.1.10 కోట్లతో నిర్మించిన అర్బన్ పీహెచ్‌సీ


క్రాస్ రోడ్డు వద్ద రూ.7కోట్లతో నిర్మించిన ఆర్చీ, డివైడర్, రోడ్డు

ఎంపీపై 'తవ్వా' రాసిన పాట విడుదల


పాటను విడుదల చేస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

కడప కల్చరల్ : కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిపై రాష్ట్ర అధికారభాష సంఘం సభ్యులు, రచయిత డాక్టర్ తవ్వా వెంకటయ్య రాసిన పాటను గురువారం ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పులివెందులలోని తన స్వగృహంలో ఆవిష్కరించారు. ఈ పాటను రాయడమే కాకుండా తవ్వా దాన్ని స్వరపరిచి స్వయంగా గానం చేశారు. ఎంపీని స్వగృహంలో కలిసిన వెంకటయ్య వైఎస్సార్ రచయితల సంఘం అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మూల మల్లికార్జునరెడ్డితో కలిసి ఆ పాటను విడుదల చేయించారు. పాటను విడుదల చేయడంతోపాటు ఎంపీ పాటను పూర్తిగా విని రచయిత వెంకటయ్యను అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తన గురించి పాటను రాయడంతోపాటు స్వరపరచి స్వయంగా పాడడం శ్రమతో కూడిన వ్యవహారమని, తన చుట్టూ గల వాస్తవాలను, తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను పాటలో అద్దం పట్టినట్లు చెప్పడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్భంగా వెంకటయ్యను ప్రత్యేకంగా అభినందించారు. ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ ఈ పాట రూపొందించడం ద్వారా వెంకటయ్య తనకు ఎంపీ అవినాష్‌రెడ్డిపైగల అభిమానాన్ని చాటుకున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకుడు రెడ్యం వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ గతంలో వెంకటయ్య సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై పుస్తకం రాసి విజయవాడలో ఆవిష్కరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ అవినాష్ రెడ్డి గారి అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం జగనన్న మళ్లీ సీఎం కావాలి

– ఉపముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా


మీడియాతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్: నిరుపేదల ఉజ్వల భవిష్యత్ కోసం జగనన్న మళ్లీ సీఎం కావాలని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా అన్నారు. గురువారం స్థానిక 23వ డివిజన్‌లో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మీడియాతో మాట్లాడుతూ 2014–19 వరకూ కడప నియోజకవర్గ ఇన్‌చార్జిగా పనిచేసిన టీడీపీ నేత శ్రీనివాసులరెడ్డి ఏం అభివృద్ధి చేశారో, ఎన్ని నిధులు తెచ్చారో చెప్పాలని నిలదీశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాకే వైఎస్సార్ జిల్లా, కడప నగరం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందన్నారు. కోవిడ్ వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, రెండేళ్లు కోల్పోయినా సంక్షేమ పథకాలు మాత్రం ఆపకుండా అమలు చేశామన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో సుమారు రూ.5కోట్ల మేర అభివృద్ధి పనులు జరిగాయన్నారు. రూ.450 కోట్లతో రహదారులను విస్తరించి, ప్రతి సర్కిల్‌ను రూ.3 కోట్లు ఖర్చు చేసి సుందరంగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. మీడియన్లలో మొక్కలు పెంచుతూ గ్రీన్‌సిటీగా తయారు చేస్తున్నామన్నారు. జగనన్న ప్రభుత్వంలో వలంటీర్ల ద్వారా ప్రతినెలా 1వ తేదినే ప్రతి ఇంటి తలుపు తట్టి ఠంఛన్‌గా పింఛన్ అందించడం జరిగిందన్నారు. దీన్ని ఓర్చుకోలేని చంద్రబాబు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకుపోయి అవ్వాతాతలకు వలంటీర్లు పింఛన్ పంచకుండా అడ్డుకున్నారన్నారు. ఐదేళ్లపాటు ఇంట్లోంచి కాలు బయట పెట్టకుండా పింఛన్లు తీసుకున్న అవ్వాతాతలు 47 డిగ్రీల మండుటెండలో తీవ్ర అవస్థలు పడ్డారని, కొందరు మృత్యువాత కూడా పడ్డారన్నారు. ఈ పాపం బాబుదేనన్నారు. ఈ అభివృద్ధి, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్న సీఎం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో 23వ డివిజన్ ఇన్‌చార్జి ఐస్‌క్రీం రవి, నాయకులు జయచంద్రారెడ్డి, చాన్ బాషా, టీపీ వెంకటసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికి పట్టం కట్టండి


కోగటంలో ప్రచారం చేస్తున్న, వీరశివారెడ్డి, అనిల్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి


కోగటంలో ప్రచారం చేస్తున్న రమ్యతారెడ్డి, కరుణ్‌రెడ్డి, క్రిష్ణసాయిరెడ్డి

కమలాపురం: ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సీఎం జగనన్నను మరో సారి సీఎం చేయాలని మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని కోగటం గ్రామంలో ఆయన ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుమార్తె, అల్లుడు డా.రమ్యతారెడ్డి, డా.విజయ భాస్కర్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ అనిల్ కుమార్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కరుణ్ రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డి మామ ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్యే సోదరుని కుమారుడు క్రిష్ణ సాయిరెడ్డి తదితరులతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వీరశివారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన జగనన్నను మరో సారి సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

బయనపల్లెలో...

బయనపల్లె, ఈడిగపల్లెలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కుమార్తె, అల్లుడు డా.రమ్యతారెడ్డి, డా.విజయ్ భాస్కర్ రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు నాగమునిరెడ్డి, కొండా రెడ్డి, మల్లికార్జున రెడ్డి, నాగార్జునరెడ్డి, మనోహర్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి కోడలు పోచం రెడ్డి నవ్య తేజ అన్నారు. గురువారం ఆమె మండలంలోని ముండ్లపల్లెలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అభివృద్ధి సంక్షేమం కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తన మామ ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిని, ఎంపీ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజారీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

– చెన్నూరులోని లక్ష్మీ నగర్ ,సరస్వతి నగర్, రాజుల కాలనీ, బెస్త కాలనీలలో వైఎస్ఆర్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్,, వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్, ద్వారకనాథరెడ్డి, తప్పెట రాఘవరెడ్డి, రఘురాం రెడ్డి, మోహన్ రెడ్డి, , సిద్ధవటం హరి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, జేఏసీ కన్వీనర్లు నిరంజన్ రెడ్డి, ఆరవేటి శ్రీనివాసులు, మెడికల్ రవి రెడ్డి, గుమ్మల సాయికుమార్ రెడ్డి, నీలం శ్రీనివాసులు రెడ్డి, టి ఎన్ చంద్ర రెడ్డి, సీతారాం , నిత్యపూజ , కృష్ణ పాల్గొన్నారు. మండలంలోని బుడ్డాయపల్లి గ్రామంలో టీఎస్ చంద్రారెడ్డి, టీఎస్ మహేశ్వర్ రెడ్డి, ఉమామహేశ్వర్ రెడ్డి ఇంటి ఇంటి కి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. మైనార్టీ కాలనీలో వైఎస్సార్ సీపీ మైనార్టీ నాయకులు అన్వర్ బాష , మునీర్ అహ్మద్, అబ్దుల్ రబ్, వారిష్, హజ్రత్, నూర్, ఇబ్రహీం, జుమన్,కరీం, ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, సాదు కిషోర్, డీలర్ శ్రీనివాసులు, మాజీ డీలర్ శీను ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి ని, ఎంపీ అవినాష్ రెడ్డి ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. రామనపల్లెలో దేవగుడి భాస్కర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, రామనచంద్రారెడ్డి , కృష్ణారెడ్డి, మడక వెంకటసుబ్బయ్య, మడక వెంకటరమణ, వార్డ్ మెంబర్స్ రామయ్య, ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటేసి గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఉప్పరపల్లి గ్రామ పంచాయతీలో తుమ్మల త్రిలోక నాథరెడ్డి, ఎర్రసాని మోహన్ రెడ్డి, గాజులపల్లి జయరామిరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి మల్లేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి ,దేవేందర్ రెడ్డి, సూర్య నారాయణరెడ్డి, ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. బలసింగనపల్లె, కనపర్తి గ్రామంలో ఎంపీటీసీ రఘురామిరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

కమలాపురం: కమలాపురానికి చెందిన వైఎస్ఆర్ సీపీ స్టేట్ మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ షేక్ ఇస్మాయిల్ 17వ డివిజన్ ఇన్‌చార్జి ఇబ్రహీం, సీనియర్ నాయ కుడు గౌస్‌పీర్‌తో కలసి కడప నగరంలోని కృష్ణా సర్కిల్‌తో పాటు పలు ప్రాంతాలలో ప్రచారం చేశా రు. స్థానిక నాయకలు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి వైఎస్ సమతారెడ్డి

కడప కార్పొరేషన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి సతీమణి వైఎస్ సమతారెడ్డి, సోదరి వైఎస్ శ్వేతారెడ్డి, డా. చైతన్యరెడ్డి, డా. శిల్ప అన్నారు. గురువారం కడప నగరంలోని 9వ డివిజన్ ఎన్‌జీవో కాలనీలో, 50వ డివిజన్ సాయి పేట, పాలెంపల్లి ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను గెలిపించాలని విజ్ఞప్తి చేశా రు. ఈ కార్యక్రమంలో 9వ డివిజన్ ఇన్‌చార్జి మల్లికార్జున కిరణ్, 50వ డివిజన్ కార్పొరేటర్ కె. అరుణ ప్రభ, డివిజన్ ఇన్‌చార్జి కె. రాజశేఖర్‌రెడ్డి, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.


కుప్పూరువారిపల్లెలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, రాజోలి వీరారెడ్డి, సాయి నాథశర్మ, అనిల్‌కుమార్‌రెడ్డి లను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

జగనన్న చేసిన మేలు మరువ కూడదు


కమలాపురం: జగనన్న చేసిన మేలు మరువ కూడదని, ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు సార్లు బటన్ నొక్కి జగనన్నపై తమకున్న అభిమానాన్ని చాటుకోవాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి, పరిశ్రమల రాష్ట్ర సలహాదారుడు రాజోలి వీరారెడ్డి తెలిపారు. గురువారం వారు సాయినాథశర్మ, అనిల్ కుమార్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి తదితరులతో కలసి కుప్పూరువారిపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన సంక్షేమం కోసం జగనన్న దాదాపు 130 సార్లు బటన్ నొక్కారని, ఇపుడు బటన్ అవకాశం మనకు వచ్చిందన్నారు. ఫ్యాన్ గుర్తుపై రెండు సార్లు బటన్ నొక్కి తమ అభిమానాన్ని చాటుకోవాలని వారు ప్రజలను కోరారు. కార్యక్రమంలో మోహన్ రెడ్డి, మోపూరి ఎల్లారెడ్డి, రమణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వీరపునాయునిపల్లె: ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న డాక్టర్ దినేష్‌రెడ్డి

పేదల సంక్షేమమే జగన్ ధ్యేయం

వీరపునాయునిపల్లె: నిరుపేదల ముఖాల్లో చిరునవ్వు చూడాలన్నదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని డాక్టర్ ఇసి ధినేష్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అనిమెల, గడ్డంవారిపల్లె, ఇందుకూరు, అయ్యవారిపల్లె, యరమలపల్లె, పోచంరెడ్డిపల్లె గ్రామాల పరిధిలోని ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. పథకాలన్నీ ఇలాగే కొనసాగాలంటే మళ్లీ వైఎస్ జగన్ సీఎం కావాలన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి రవీంద్రనాథ్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, సంగమేశ్వర దేవస్థానం చైర్మన్ శివాంజనేయరెడ్డి, అనిమెల, యరమలపల్లె సర్పంచు నరేష్‌రెడ్డి, సౌజన్యకుమార్‌రెడ్డి, ఆయా గ్రామాల నాయకులు శ్రీనివాసుల్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, రమేష్ రెడ్డి, నందకుమార్ రెడ్డి, గోపాల్‌రెడ్డి, రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యకు ప్రాధాన్యత కల్పించడం గొప్ప విషయం


స్థానిక నాయకులను కలసిన ప్రవాసాంధ్రులు

వీరపునాయునిపల్లె: ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత కల్పించడం హర్షించదగ్గ విషయమని ప్రవాసాంధ్రులు నంద గోపీనాథ్‌రెడ్డి, కటారు శ్రీనివాసుల్‌రెడ్డి, గాలి శ్రీనివాసుల్‌రెడ్డి (యుయస్ఎ)లు అన్నారు. గురువారం మండలంలోని నాయకులతో వారు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థులు, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసేందుకు ఇండియాకు రావడం జరిగిందని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న ఏ ప్రభుత్వం విద్యకు సంబంధించిన నిర్ణయాలు చేపట్టలేదన్నారు. కార్యక్రమంలో ఉదయ్ కిరణ్ రెడ్డి (యుయస్ఎ), విఠల్ కుమార్ (బెంగుళూరు), సాదక్ కుమార్ (హైదరాబాదు), సంగమేశ్వర దేవస్థానం చైర్మెన్ నర్రెడ్డి శివాంజనేయరెడ్డి, నాయకులు కల్లూరు శ్రీనాథ్‌రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, నారాయణరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, రవింద్రనాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చెన్నూరు: ముండ్లపల్లెలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నవ్యతేజమ్మ


కడప నగరంలోని కృష్ణా సర్కిల్‌లో ప్రచారం చేస్తున్న వైఎస్ఆర్‌సీపీ స్టేట్ మైనార్టీ సెల్ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్


చెన్నూరు: లక్ష్మీనగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, నాయకులు